ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 11
మార్చి 2024 , పేజీలు 5

## సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**నిర్మల్ మార్చి 10, సూర్య మేజర్ న్యూస్**

దేశ ప్రజల ఆరాధ్యదైవం సావిత్రి బాయి పూలే అని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సోన్,మార్చి,10,సూర్య మేజర్ న్యూస్:**

చాలా సంవత్సరాల తరువాత వారు కలుసుకున్నారు. మనసు విప్పి మాట్లాడుకున్నారు, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. అందుకు వేదికయింది. సోన్ మండలం న్యూ వెల్మల్ బొప్పారం జెడ్పి ఉన్నత పాఠశాల. ఆదివారం 2007- 2008 పదవ తరగతి చెందిన ' ఆ' పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు. రోజంతా హుషారుగా గడిపి, ఉపన్యాసాలు చేస్తూ నృత్యాలు, పాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో 149 విద్యార్థులకు గాను 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నాలం విద్యాసాగర్, మునీందర్ రాజు, నీల రమేష్ సురేందర్ రెడ్డి నహీద్ పాషా నుగుర్ రమేష్ రామకృష్ణారావు లింగయ్య అబ్దుల్ హై గంగా సురేష్, సురేష్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**కుబీర్,మార్చ్ 10,సూర్య మేజర్ న్యూస్**

కుభీర్ మండలంలో జరిగిన కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ షాది ముబారక్,కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు పేదింటి ఆడపిల్లలకు అండగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీటీసీ కొట్టే హన్మండ్లు, కుబీర్ మండల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజన్న,జడ్పిటిసి,ఎంపీటీసిలు,ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు,మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పాల పశుపోషణ రైతులకి అవగాహన సదస్సు

**కడెం,మార్చి 10, సూర్య మేజర్ న్యూస్ :**



డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో డైరీ రైతులకి పశుపోషణ గురించి అవగాహన కార్యక్రమం ఆదివారం రోజున కడెం మండలంలోని పాత మద్దిపడిగ మరియు చిట్యాల గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో డ్రీమ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ జీవనోపాదులు పెంపుదల కార్యక్రమంలో భాగంగా డైరీ రైతులకి పశు పోషణ యాజమాన్యం పద్ధతులలో, బహువార్షిక గడ్డి విత్తనాల గురించి మరియు మినరల్ మిక్చర్ , కాలుష్యం, మరియు మినరల్ బ్రిక్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డైరీ రైతులు, వి.డి.ఎఫ్, గ్రామస్తులు మరియు మహిళలు డ్రీమ్ సొసైటీ యొక్క కోఆర్డినేటర్ సంధ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

### అక్రమంగా ఇసుకను
## తలిస్తున్న లారీ పట్టివేత



**మందమర్రి టౌన్, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్.**

అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న టిఎస్ 21టి 9992 నంబర్ గల లారీని ఆదివారం పట్టుకున్నట్లు మందమర్రి పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెబ్బెన నుండి జగిత్యాల వైపు ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు అంధుగుల పేట ఫ్లై ఓవర్ సమీపంలో టిప్పర్ లారీని పట్టుకోవడం జరిగిందని, జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం, మద్దనూరు గ్రామానికి చెందిన డ్రైవర్ గాజుల విజయ్ గౌడ్ (26) ను పట్టుకుని విచారించగా రెబ్బెన కు చెందిన నార్ల శ్రీనివాస్ అనే వ్యక్తి దగ్గర నుండి జగిత్యాలకు ఇసుకను అక్రమంగానే తరలిస్తున్నామని నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. ఇసుకకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేనందున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ - ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

ఆసిఫాబాద్ ప్రతినిధి 10 మార్చ్ సూర్య మేజర్ న్యూస్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్మిక సంఘ భవనంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల్లో పనిచేసే వయసు రిత్యా పని మానేసిన మహిళలకు ప్రస్తుతం చేస్తున్న మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు నేటితరంలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నారని ఇది ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. మహిళ అంటే సృష్టికి మూలమని అటువంటి మహిళలను తక్కువగా చూసే సమాజం ఎదగలేదని అన్నారు. ప్రతి ఒక్కరు మహిళలకు సరైన గౌరవం అందించాలని సూచించారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మహిళా కార్మికులు ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కమలాకర్, జిల్లా కార్యదర్శి అశోక్, నాయకులు కమలాకర్, ఆనందరావు, సదయ్య, రవి, మహేష్, రాజన్న, అశోక్, నరేష్, సుభాష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**- ఆదిలాబాద్ రీజియన్ వ్యాప్తంగా మూడు పరీక్ష కేంద్రాలు. - పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు - బెల్లంపల్లి ఆసిఫాబాద్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఆర్ సి ఓ కొప్పుల స్వరూప రాణి**



**బెల్లంపల్లి, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్:**
అదిలాబాద్ రీజియన్‌లోని 3 పరీక్షా కేంద్రాల్లో 6వ తరగతికి 438 మందిఇంటర్మీడియట్ కు405 మంది హాజరయ్యారు. రెండు తరగతులకు కలిపి 843 మందికి గాను 781 మంది పరీక్ష




రాయగా 62 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. అలాగే 92. 65% విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్సిఓ కొప్పుల స్వరూప రాణి తెలిపారు బెల్లంపల్లిలో సి ఓ ఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులతో కలిసి సెట్ కు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు.బెల్లంపల్లి సిఓఈ బాయ్స్ 6వ తరగతిలో 227 మందికి గాను 215 మంది హాజరవగా 12 మంది గైర్హాజరయ్యారు.ఇంటర్మీడియట్ లో 231 మందికి గాను 216 మంది హాజరవగా 15 మంది గైర్హాజరయ్యారు.ఆదిలాబాద్ సిఓఈ గర్ల్స్ 6వ తరగతిలో 116 మందికి గాను 108 మంది హాజరుకాగా 8 మంది గైరహాజరయ్యారు. ఇంటర్మీడియట్‌లో 114 మందికి గాను 110 మంది హాజరుకాగా,4 మంది గైర్హాజరయ్యారు. ఆసిఫాబాద్ బాయ్స్ 6వ తరగతి- 95 మందికి గాను 84 మంది హాజరుకాగా 11 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్మీడియట్ లో 60 మందికి గాను 48 మంది హాజరుకాగా 12 మంది గైర్హాజరయ్యారు. ఈ ప్రవేశ పరీక్షకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా సంబంధిత సెంటర్లలో పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించారు బెల్లంపల్లిలో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు బెల్లంపల్లిలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**నస్పూర్,మార్చి 10,సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు శంకుస్థాపన చేశారు. ఆదివారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపల్లిలో రూ.73 కోట్ల రూపాయలతో అమృత 2.0 పథకం ద్వారా సీతరాంపల్లిలో నూతనంగా పంప్ హౌస్, మున్సిపల్ పరిధిలో నూతనంగా 7 ఓహెచ్‌ఆర్‌ల నిర్మాణం, టీయూఎఫ్ఐడిసీ నిధులు రూ. 2 కోట్లలతో సిసిసి కార్నల్ గణేష్ బేకరీ నుండి సింగరేణి కల్వర్టు వరకు మురికి కాలువ, పటేల్ కాలనీ నుండి ఆర్ అండ్ ఆర్ బ్రిడ్జి వరకు మురికి కాలువ, డిఎంఎఫ్టీ నిధులు రూ.4.02 కోట్లతో నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో 25 వార్డులకు గాను అన్ని వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. నస్పూర్ మున్సిపాలిటీనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, కౌన్సిలర్లు బండి పద్మ, మడిగ మల్లయ్య, చిడం మహేష్, బండారి సంధ్యారాణి, శ్రీపతి సుమతి, బొద్దున సంధ్యారాణి, తెలుగు లావణ్య, కోడూరి లహరి, మద్రి రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్, ఆర్ఓ సతీష్, డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ ఏఈ మధు, ఏఈ పిఆర్ సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లకు న్యాయం చేస్తా

**- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**- వినతిపత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు**

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**
జర్నలిస్ట్‌లకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం పలు పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు జర్నలిస్ట్‌ల సమస్యలను అయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అల్లంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి చీకటి తిరుపతి, కోశాధికారి సందీప్ యాదవ్ ప్రచార కార్యదర్శులు ఖాదీర్ ఖాన్, బైరం లింగన్న, చాతరాజు శివప్రసాద్, పిట్టల రాకేష్, కోల సత్యం తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**సారంగాపూర్ మార్చ్ 10 సూర్య మేజర్ న్యూస్**



ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం సారంగాపూర్ మండలంలో గల కంకేట, మలక్ చించోలి గ్రామాల్లో ఆదివారం భాజపా నాయకులు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంబించారు. వారు మాట్లాడుతూ.. ఎంజి ఎన్‌ఆర్‌ఆ జిఎస్ నిధులతో 10 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో .బీజేపీ మండలం అధ్యక్షులు కరిపే విలాస్,స్థానిక ఎంపీటీసీ సభ్యులు మేకల లక్ష్మణ్ , అగ్గం సరిత,రామ్ శంకర్ రెడ్డి,వడ్డే రాజేందర్ రెడ్డి, గంగా రెడ్డి,చెన్న రాజేశ్వర్,కోరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి,సిందికర్ శ్రావణ్, సాహెబ్ రావు, బ్యాగరి ఎల్లన్న,రాథోడ్ నారాయణ,సామల వీరయ్య, బడి పోతన్న,కరుణ సాగర్ రెడ్డి,కాల్వ నరేష్, గంగాధర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డినీ కాంగ్రెస్ లో చేర్చుకోవద్దు.

**సారంగాపూర్ మార్చ్ 10 సూర్య మేజర్ న్యూస్**
అవినీతి ఆరోపణలున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డినీ కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు. 2023 లో డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అవినీతికి వ్యతిరేకంగా ఎన్నికలు జరిగాయి.తెలంగాణ రాష్ట్రంలో టిపిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఎంపీ ఎన్నికలు రాబోతున్న తరుణంలో నిర్మల్ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నరన్న కథనాలు ప్రచారం జరుగుతుంది.దీన్ని మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా ఇంఛార్జి మంత్రి కవితక్క డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావులు ఆలోచించి అనివితి ఆరోపణలు ఉన్న అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ లోకితీసుకోవద్దని మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించి మనోబలనులను వ్యక్తం చేశారు. ఇప్పటివరకు పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోబలను దెబ్బతినకుండా వ్యవహరించాలని అధినాయకత్వానికి విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్,మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ భోల్లోజి నర్సయ్య, నాయకులు మారుతి,ముత్యం రెడ్డి, విలాస్ రావ్, భుమాన్న, భోజన్న,పోతన్న,నక్కరాజన్న, చిన్నయ్య, నర్సగౌడ్, సత్యపాల్ రెడ్డి,సురేందర్, శబాష్ రెడ్డి, తేజు, ధిలిఫ్, లఖ్య నాయక్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఊరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి...?

## - మార్కెట్ చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందో..?

**సారంగాపూర్ మార్చ్ 10 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ నియోజకవర్గంలో నిర్మల్ మార్కెట్ ఒకటైతే రెండవది అతి పెద్ద మార్కెట్ సారంగాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ అత్యధికంగా ఆదాయం వచ్చే మార్కెట్ ఇది ఒకటి వానాకాలం యాసంగి లో రైతులు పండించిన ధాన్యాన్ని పెద్ద ఎత్తున మార్కెట్కు తీసుకువచ్చి క్రయ విక్రయాలు జరుపుతారు. మహారాష్ట్ర సరిహద్దుల్లోఉండడం ఈ మార్కెట్ కు మంచి ఆదాయం రావడంతో. ఈ పదవి కోసం ఆశావాహులు ఎక్కువ అయ్యారు రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో నామినేటెడ్ పోస్టులు నియోజకవర్గానికి చెందిన నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు కు బాధ్యతలు అప్పజెప్పడంతో ఆయన అనుచరులు ఆయనకు పనిచేసిన నాయకులకు ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్లు మరికొందరి మండల సీనియర్ నాయకులు ఎప్పటినుండో కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పని చేసిన వారికి ఇవ్వాలని పట్టుబట్టడం చైర్మన్ పదవి కి ఆశావాహుల తాకిడి ఎక్కువ అయిపోయింది మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుల్లోజి నరసయ్య అబ్బుల్ ఆది. బోజగౌడ్ మాజీ మంత్రి దివంగత నేత నర్సారెడ్డి అనుచరుడైన దశరథ్ రాజేశ్వర్ కూడాగట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నాడు ఏది ఏమైనా ఈ మార్కెట్ బిసి సామాజిక వర్గానికి రావడంతో చాలామంది బిసి నాయకులు మార్కెట్ చైర్మన్ పదవి కోసం పోటీ పడుతున్నారని మండల వాసులు చర్చించుకుంటున్నారు మరి ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందో అని కొందరు ఆశావాహులు ఆందోళనలో ఉన్నారు అనడానికి సందేహం లేదు పోటీలు నలుగురు ఉండటంతో శ్రీహరి రావు తలనొప్పిగా మారింది సారంగాపూర్ మండల జెడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కూడా దశరథ్ రాజేశ్వర్ ఇవ్వాలని పట్టుబట్టడం కోసం మెరుపు మరి ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎవరికి వివరిస్తుందో వేచి చూడాల్సిందే

## ముున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



**ఖానాపూర్ రూరల్,మార్చ్ 10 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యంను మాజీ జెడ్పి కో ఆప్షన్ మెంబర్ ఇసుఫ్ అహ్మద్ ఖాన్ సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ శౌకత్ పాషా, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

**నిర్మల్ మార్చి 10, సూర్య మేజర్ న్యూస్**

అంబేద్కర్ సంఘ భవన్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతిని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా, ఐఎస్టియూ, పిఓఎల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర నాయకుడు రాజన్న మాట్లాడుతూ సావిత్రి జ్యోతిరావు పూలే భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పనిచేశారన్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి ఆమె సేవలను వారు కొనియాడారు.

## ఘనంగా సావిత్రిబాయి 127వ వర్ధంతి

**కౌటాల మార్చి 10 సూర్య మేజర్ న్యూస్**

కౌటాల మండల కేంద్రంలోని మాలి సంఘ భవనంలో జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావు మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపి వెనుక బడిన మాలి కులస్థులకు %జు% హెూదా కల్పిస్తామని మేనిఫెస్టోలో చేర్చాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నికొడే గంగారాం,ఆదే చందు, వడాయి ప్రసాద్, మోర్లే పాండురంగ్,ఆదే నారాయణ,దొంగ్రి మధుకర్,వడయి వెంకటి, లేండుగురే శంకర్, మందాదే భీంరావ్,మోర్లే సంగీత్ రావు, మోర్లే వెంకట్,రశిధర్మ, గౌత్రే రాజు, మోర్లే నిరీక్షన్, నికొడే ఆశీర్వాదం,అదే నితిన్, గౌత్రె ప్రవీణ్, మోర్లే మధు మరియు వివిధ గ్రామాల పటేళ్లు,యువకులు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ ప్రభుత్వం .ప్రజల సంక్షేమ కోసం

### - 20.55 కోట్లతో పలు పనులను ప్రారంభం
### - ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

20.55 పలు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అర్హులైన ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని, ఆరు



గ్యారంటీలను తప్పకుండ అమలు చేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో కాలేజీ గ్రౌండ్‌లో 20.55 కోట్లతో పలు పనులను ప్రారంభించారు.



ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోపే అన్ని ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా కాలయాపన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్. .ఎంపీపీ అన్నం మంగ, చిన్నన్న , కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు ఆరిఫ్. కౌన్సిలర్ గడ్డి కొప్పుల ఉమాదేవి మండల అధ్యక్షులు పింగళి రమేష్, రాందేన్ వెంకటేష్ .గుత్తికొండ శ్రీధర్. నవాబ్ ఖాన్. బొప్పు సతీష్. ముక్రంజా. చిన్న రమేష్. సురేష్ నాయక్. సూరం చంద్రమౌళి. కౌన్సిలర్స్, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర ఏర్పాట్ల పరిశీలన ఎస్సై

**సారంగాపూర్ మార్చ్ 10 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మలక్ చించోలి గ్రామంలో మల్లన్న జాతర ఏర్పాట్లను ఆదివారం స్థానిక ఎస్సై చంద్రమోహన్ పరిశీలించి అలయకమిటి సభ్యులతో కలసి మాట్లాడారు..సోమ,మంళవారం ల్లో జరిగే మల్లన్న జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరుపుకోవాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు శేఖర్,నరేష్, గంగాధర్,రమణయ్య, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం అద్భుతం అమోఘం

**- గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు**

**నిర్మల్ మార్చి 10, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో 1997-2000 సంవత్సరంలో బిఎస్సి బిజెడ్సి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనంను పట్టణంలోని మయూరి ఇన్ మినీ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లెక్చరర్స్ అశోక్ కుమార్, వినోద్ కుమార్, పోశెట్టిలు విద్యార్థులకు విలువైన సందేశమును ఇచ్చినారు. తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడం తమకు ఆనందంగా ఉంది అన్నారు. ఈ బ్యాచ్ కి చెందిన 90 శాతం మంది విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలో ఉండడం, మిగతావారు వివిధ వ్యాపారాలలో రాణించడం ఆనందదాయకం అన్నారు. విద్యార్థులు మిత్రుత్వాన్ని కొనసాగిస్తూ, తమ విలువైన జీవితంలో కొంత సమాజ శ్రేయస్సు కు పాటుపడాలని సలహానిచ్చారు. పూర్వ విద్యార్థులలో దాదాపు 27 మంది అధ్యాపక వృత్తిలో ఉండడం తమకు చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరు మాట్లాడుతూ వారి డిగ్రీ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులు మంచి చదువు చెప్పడం వల్లనే తాము ఈరోజు ఉన్నత స్థితిలో ఉన్నామని అన్నారు. ఒకరికొకరు ఆప్యాయతగా




పలకరించుకుంటు,వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం వరకు పాటలు, డ్యాన్సులు, డిగ్రీ కళాశాల రోజుల జ్ఞాపకాలను చెప్పుకుంటూ సంతోషంగా గడిపారు. మిత్రులకు ఏ ఆపద వచ్చినా అందరూ తోడు నీడగా ఉండాలని అన్నారు. గురువులు చెప్పిన విలువైన మాటలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు.

## కరాటే టోర్నమెంట్స్‌లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**రామకృష్ణాపూర్, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో కరాటే విద్యార్థిని విద్యార్థులు గత నెల జరిగినటువంటి కరాటే టోర్నమెంట్స్ జాతీయ అంతర్జాతీయ పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం స్థానిక పట్టన ఎస్సై జి.రాజశేఖర్, తవక్కల్ స్కూల్ అధినేత అబ్దుల్ అజీజ్ చేతులమీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్



ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగాఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ.. ఇలాంటి కరాటే శిక్షణను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి , ఈ యొక్క అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలకు ఇది ఎంతో అవసరము, ఈ కరాటే వలన పిల్లలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెరుగుతాయి ఆరోగ్య పరిస్థితి బాగుంటుంది అని అన్నారు, అబ్దుల్ అజీజ్ మాట్లాడుతు.. ప్రస్తుత సమాజంలో ప్రతి ఆడబిడ్డ కరాటే నేర్చుకొని వారి ఆత్మ రక్షణకు వారికి వారే కాన్ఫిడెంట్గా నిలబడాలని వారి ఆరోగ్య పరిస్థితి కూడా బాగుంటుంది అని సెల్ఫ్ కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెరుగుతాయని మొబైల్, టీవీ చానల్స్ కు దూరంగా ఉంటారని అన్నారు, కరాటే మాస్టర్ జుల శ్రీనివాస్ నీ అభినందించారు ఇలాగే ఇలాంటి కరాటే కార్యక్రమాలు ఇంకా ఎన్నో ఎన్నెన్నో చేయాలని ఇంకా చాలామంది విద్యార్థిని విద్యార్థులకు ఇలాంటి శిక్షణను అందించాలని మా నుండి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు , అతిథులుగా వచ్చినటువంటి ఎస్ఐ రాజశేఖర్ ని అబ్దుల్ అజీత్ ని మాస్టర్ జులస్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**మందమర్రి టౌన్, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్.**

గౌడ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా బొమ్మకల్ బైపాస్ రోడ్డులోని కన్వెన్షన్ హాల్లో ఆదివారం గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి మందమర్రి పట్టణానికి చెందిన గౌడ సంఘం నేతలు తరలి వెళ్లారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనానికి తరలిన వారిలో గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు అంజనేయులు గౌడ్, రామగుండం మున్సిపల్ కార్పొరేటర్ పొన్నం విజయ్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయ్ పూలే వర్ధంతి

**కాజీపేట మార్చి10 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రి భాయ్ పూలే వర్ధంతిని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం రత్నం ప్రదీప్ మాట్లాడుతూ స్త్రీ అభ్యున్నతికి కృషి చేసిన మొట్ట మొదటి బహుజన మహిళ సావిత్రి భాయ్ పూలే, ఒక సామాన్య రైతు కుటుంబంలో సావిత్రి భాయ్ పూలే జన్మించారు. బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపారు అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.మైదాం రమేష్ జనరల్ సెక్రటరీ గోలేటి స్వామి ఎస్సీసెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## 'మరోసారి బీజేపీ గెలుపుకై సత్తా చాటాలి

**నిర్మల్ మార్చి 10, సూర్య మేజర్ న్యూస్**



రాబోయే పార్లమెంటు ఎన్నికలలో నిర్మల్ జిల్లా ఓటర్లు మరోసారి సత్తా చాటాలని రాష్ట్ర బీజేపీ నాయకులు పెద్దపల్లి ఇన్చార్జ్ రావుల రామనాథ్ అన్నారు.ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో పార్టీకి ఓటు వేసి మోదీని మూడోసారి గెలిపించాలని కోరారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు

**మందమర్రి టౌన్, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్.**

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గద్దం సరిత అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు గద్దం సరిత ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రజలకు సేవలందిస్తున్న పలువురు మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. సన్మానం పొందిన వారిలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు సరిత, లాయర్ మణి, మెప్మా ఆర్పి సరోజ, టైలర్ ప్రమీల, వనిత క్లబ్ రీజియన్ కార్యదర్శి ధనలక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ లను సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు సరిత మాట్లాడుతూ యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత ! ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదని ఆమె అన్నారు. ప్రతి మహిళా తన కాళ్లపై తాను నిలబడే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు బొడ్ల కవిత, ఉమా, సావిత్రి, లహరిక తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామకృష్ణాపూర్, మార్చి 10, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల1992 - 1993 పదవ తరగతి బ్యాచ్ ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు స్కూల్లో జరిగిన సన్నివేశాలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు అందరం ఒకే వేదిక కావడం ఆనందంగా ఉందని ఇలా అందరూ కలవడానికి కష్ట పడిన స్థానిక స్నేహితులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు కమిటీ మెంబర్లుగా ఆదెపు కృష్ణకుమార్,ఉప్పరి చంద్రమౌళి, గాదె శ్రీనివాస్, కుదిరె రామస్వామి, చంద్రగిరి వెంకటస్వామి,జక్కుబోయిన కుమారస్వామి, కంది మహేందర్,కత్తి రాజబాబు, వినయవతి, సువార్త, రామిడి ఉమ, అనూరాధ సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంచిర్యాల ఎమ్మెల్యే:



**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 10,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం శంకుస్థాపన చేశారు.నాలుగవ వార్డులోని సాయికుంట లో 48 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో అమృత్ నీటి సరఫరా పైపు లైన్,ట్యాంక్ నిర్మాణం పనులను ప్రారంభించారు.అనంతరం పదముడున్నర కోట్ల తో రంగంపేట బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రారంభించారు.5కోట్ల 67 లక్షల రూపాయల తో సీసీ రోడ్ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు దశలవారీగా అమలు చేస్తున్నామని అన్నారు. మంచిర్యాల పట్టణాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు.రంగంపేట వంతెన నిర్మాణం తో రంగంపేట వాసులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు.వర్షా కాలంలో వంతెన మునిగి రాకపోకలు నిలిచిపోయేవని వంతెన నిర్మాణంతో ఆ కష్టాలు తొలగిపోతాయని అన్నారు.అమృత్ నీటి సరఫరా ద్వారా తాగునీరు సరఫరా జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,వైస్ చైర్మన్ సల్ల మహేష్,మున్సిపాల్ కమిషనర్ మారుతి ప్రసాద్,పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్,కౌన్సిలర్ లు,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## వాయిపేట్ మహంకాళి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**సిరికొండ మార్చి 10 సూర్య మేజర్ న్యూస్**
సిరికొండ మండల లోని వాయి పెట్ గ్రామపంచాయితీ పరిధిలోని మహంకాళి అమ్మవారిని ఆదివారం అదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఆశావాహి ఆత్రం సుగుణక్క మహంకాళి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ప్రధాన మహారాజ్ కినక శంభు స్వామి శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా మొదటి సారిగా పోటీ చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమామ్ మాధవ్ పటేల్ రామారావు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పొందిన విల్లను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**తలమడుగు, మార్చి 10,సూర్య మేజర్ న్యూస్,**
మాల సంక్షేమ సంఘం అభివృద్ధి చెందాలంటే జాతిలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని మండల అధ్యక్షులు గుకుంటి క్రాంతి కుమార్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మాల సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు క్రాంతికుమార్ అధ్యక్షతన ఆదివారం రోజు ఏసి మెంబర్ల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గురుకుల ఫలితాలు ఉద్యోగాలు సాధించిన బహుజన బిడ్డలను ఘనంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి వారిని నేను యువత ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుకుంటి క్రాంతి కుమార్, గౌరవ అధ్యక్షులు ముల్కల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్, కోశాధికారి మగ్గిడి ప్రకాష్, ఉపాధ్యక్షులు దత్తు, రమకాంత్, ముఖ్య సలహాదారులు నేతల గంగన్న కార్యవర్గ సభ్యులు రమేష్, ఆనంద్, రవి, చినబాపు, రాకేష్, పురుషోత్తం రజనీకాంత్
పాల్గొన్నారు.

## పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి

**బోథ్ మార్చ్ 10,సూర్య మేజర్ న్యూస్**
సోనాల మండల కేంద్రంలో పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే యొక్క వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పూలే వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రమేష్ బత్తుల మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని నాడు ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి సబ్బండా వర్గాలకు విద్యను అందించడం జరిగిందని.అదేవిధంగా భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మారి మహిళలకు చదువును అందించిన మాతృమూర్తి అని, వారిని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో ముందుంటూ మహిళలు ఉద్యోగాలు సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గాజుల పోతన్న , ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీధర్ కార్యదర్శులు విజయ్ భాస్కర్ రెడ్డి,కసిరి పోతన్న , బౌద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా బోథ్ అధ్యక్షులు అమృత రావు పాటిల్ , సంఘ పాల్, జక్కుల రవి అదేవిధంగా పూలే వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చెట్ల పెల్లి అనిల్ , సదానందం,అబుధ్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

**ఇంద్రవెల్లిలో...**
సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఉషాబాయి అన్నారు. మండల కేంద్రంలోని మిలింద్ నగర్ త్రిరత్న బౌద్ధ విహారలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్ర పటాన్ని ప్రత్యేక పూజలు చేసి నివలర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి తరానికి ఉపాధ్యాయురాల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉజ్వల, మాయావతి, దూర్పత బాయి, ప్రబాబాయి,లతాబాయి, మీరబాయి తదితరులు పాల్గొన్నారు.

**గుడిహత్నూర్‌లో...**
మండలంలోని లింగాపూర్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఉపారపు సత్యరాజ్ గ్రామస్తులతో కలిసి సావిత్రి బాయి పూలే 137 వర్ధంత వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపారపు సత్యరాజ్ మాట్లాడుతూ ఇల్లాలి చదువు ఇంటికే వెలుగు నింపుతుందని ఆనాడే గుర్తించిన మహోన్నత మూర్తి దేశంలోకులమత వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఆధునిక సమాజ దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని విద్యా భివృద్ధితోనే మహిళలకు సాధికారత ఏర్పడుతుందని సుమారు రెండు దశాబ్దాల క్రితమే గుర్తించి,ఆదిశగా ఉద్యమించిన ఆదర్శమూర్తి సావిత్రి భాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ యువకులు రాహుల్, చంద్ర శేఖర్,దుర్గ ప్రసాద్,నర్సింగ్,అక్షయ్ శుభమ్ తదితరులు ఉన్నారు.

## మారుమూల పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే

**ఇంద్రవెల్లి ,మార్చి 10,సూర్య మేజర్ న్యూస్,**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మారుమూల పల్లెల అభివృద్ధికి కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని సమ్మక్కగ్రామ పంచాయతీ పరిధిలో పారాగూడ, గ్రామాలలో కొలం కమ్యూనిటీ మల్టీపర్పస్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. అంతకుముందు గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన కమ్యూనిటీ మల్టీపర్పస్ భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తాన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న గర్భకోశ వ్యాధులకు అవగాహన సదస్సు

**శ్రీరాంపూర్, మార్చ్ 10, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, ఈనెల 12 మంగళవారం రోజున శ్రీరాంపూర్ ఏరియా ప్రగతి మైదానంలో గల సిఈఆర్ క్లబ్ లో ఉదయం 9 గంటల నుండి మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్స్ చే పరీక్షలు, అవగాహన సదస్సు,క్యాన్సర్, గర్భకోశ వ్యాధులకు వ్యాధులకు, కిడ్నీ వ్యాధులకు సంబంధించిన అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుంది అని శ్రీరాంపూర్ సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపినారు.కావున శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

## కేజీబీవీలో సిబ్బంది ఇష్టారాజ్యం



**చింతలమానేపల్లి,మార్చ్ 10, సూర్య మేజర్ న్యూస్:**
బాధ చెప్పుకుంటే ఇంఛార్జి ఎస్ ఓ కు పోలీస్ కేసు పెడతానని బెదిరించడం తో ఇంటర్ సెకండ్ ఇయర్ కు చెందిన 11 మంది స్టూడెంట్స్ హాస్టల్ వదిలి ఇండ్లకు వెళ్ళిన ఘటన చింతల మానే పల్లీ కేజీబివి లో చోటు చేసుకుంది. అది మరవక ముందే పాఠశాల సిబ్బంది తీరు ఇష్టారాజ్యంగా మారింది.పిల్లల విషయంలో తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారని తెలుస్తోంది.పిల్లల తల్లిదండ్రులు కేజీబీవీ కి రాగా అక్కడ ఉన్న వాచ్ ఉమెన్ గంట పాటు పిల్లలను కలవనివ్వలేదు.ఇదే సమయంలో పేరెంట్స్ తో కలిసి విలేఖరులు వెళ్లగా మెనూ గురించి తల్లిదండ్రుల ల సమక్షంలో స్టూడెంట్స్ ను అడిగే ప్రయత్నం చేయగా వాచ్ ఉమెన్ స్టూడెంట్ ను బెదిరించి అక్కడ నుంచి లోపలకు పిలిచింది. తర్వాత అరగంటకు పైగా తల్లిదండ్రులను కలవనివ్వలేదు.మధ్యాహ్నం భోజనం లో చికెన్ పెట్టాల్సి ఉండగా మాధ్యాహ్నం 12.30 గంటల వరకు చికెన్ రాలేదు. ఇదేమని అడిగితే ఇంఛార్జిగా ఉన్న నాగ దేవతఅడగగా ఆమె స్పందిస్తూ ప్రతివారం వస్తుందని, లేకపోతే ఫోన్ చేసి తెప్పిస్తమని బదులిచ్చారు.ఇక టెండర్ తీసుకున్న సప్లయర్ చికెన్ ఇవ్వాల్సి ఉండగా ఆయనకి బదులు స్థానికంగా ఉన్న చికెన్ సెంటర్ నుంచి చికెన్ తెప్పిస్తామని చెప్పడం విశేషం. దూరం నుంచి చికెన్ వస్తె ఖరాబు కాదా అంటు ఆమె అన్నారు.చికెన్ రాకుంటే వేరే కూరగాయలతో అడ్జెస్ట్ చేస్తామని చెప్పారు.ఇక హాస్టల్ నుంచి వెళ్లిన స్టూడెంట్స్ విషయంలో అంతా పిల్లలదే తప్పని ఇంఛార్జి నాగదేవత పేరెంట్స్ ముందే అనడం గమనార్హం.జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని పాఠశాలలో ఏం జరుగుతోందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఫాసిస్ట్ వ్యతిరేక సభకు బయలుదేరిన నాయకులు

**వాంకిడి, మార్చి 10,సూర్య మేజర్ న్యూస్,**
మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో నిర్వహించిన ఆల్ ఇండియా ఫాసిస్ట్ వ్యతిరేక సభకు సిపిఐ ఎమ్ఎల్ రెడ్ స్టార్ పార్టీ నాయకులు ఆదివారం మండలం నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగర్ల తిరుపతి మాట్లాడుతూ కేంద్రం అవలంభిస్తున్న ఫాసిస్ట్ విధానాన్ని రూపుమాపేందుకు ప్రత్యేక కార్యాచరణలతో ఈ సమావేశం జరుగుతుందని అన్నారు. పార్టీ నాయకులు రషీద్, దయాకర్, అశోక్, అనిల్, మల్లయ్య, అన్నాజీ, సదాశీవ్, పెంటు బయలుదేరారు.

